తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
29 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :





## బీఆర్ఎస్, బీజేపీ మాటలు నమ్మి

# ఆగం కావొద్దు

- రెండూ ఒక్కటై ముందుకు వస్తున్నరు
- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలి
- కిష్టారెడ్డిపేట, గుమ్మడిదల రోడ్ షోలో మంత్రి కొండా సురేఖ

అమీన్పూర్ /రామచంద్రపురం :(జనం సాక్షి)

అధికారంలో ఉన్న బీజేపీ, ఇక్కడ అధికారం కోల్పోయిన బీఆర్?ఎస్? రెండు పార్టీలు ఒక్కటేనని కల్లబొల్లి మాటలు చెప్తూ మరోసారి మన ముందుకు ఆ పార్టీలు వస్తున్నాయని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. మెయిన్‌లో

## కనుమరుగవుతున్న

# బిజేపి, బిఆర్ఎస్

### ఎమ్మెల్యే ఎమ్మెల్ శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రోజురోజుకు బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కనుమరుగవుతున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్‌లోని 2, 22, 33, 46 వ వార్డు లో నుంచి భారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బిజేపి పట్టణ ఉపాధ్యక్షురాలు రాణి వారి అనుచరులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ముడా డైరెక్టర్ మిరియాల వేణుగోపాల్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చక్రధర్ గుప్త, ఎదిర ప్రమోద్ కుమార్ తదితరులు



మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మిగతా5లో



## సంక్షేమ పథకాల అమలులో

# కాంగ్రెస్ విఫలం

- నీళ్లు, కరెంట్ ఉన్నా ఇవ్వలేని దుస్థితి
- ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి


**పటాన్చెరువు ఏప్రిల్ 28(జనం సాక్షి)**

నీళ్లు ఉన్నా ఇవ్వలేని దుస్థితి, కరెంట్ ఉన్నా..సరఫరా చేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైపల్యం చెందిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ బాలాజీ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన.. అమీన్పూర్ మున్సిపల్ మరియు అమీన్పూర్ మండలం మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో గోదావరి జలాలు పారించి తాగు, సాగు నీటి గోస తీర్చిన ఘనత కేసీఆర్ కె దక్కిందన్నారు. నిత్యం ట్యాంకర్లతో తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొనే అమీన్పూర్ మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించడి జరిగిందని తెలిపారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ..గత నాలుగు మాసాలలో వాటి అమలులో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందన్నారు. గ్రామస్థాయి నుండి ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని తెలిపారు. 5లో..

## 33 ఏళ్ల ఉద్యోగ పోరాటం

# ఫలించేనా..?

- హైకోర్టు కనికరించిన అధికారులు కనికరించలేదు
- 1989 డిఏస్సిలో క్వాలిఫై అయినా ఉద్యోగం పొందని నిరుద్యోగి
- హాల్ టికెట్స్ సంఖ్య మార్పుతో తన ఉద్యోగం వేరొకరికి దక్కింది
- మంత్రి, అధికారులు స్పందించి నా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి



**వీపనగండ్ల, ఏప్రిల్ 29 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన బాపూజీ గౌడ్ తండ్రి పకీరయ్య గౌడ్ అనే నిరుద్యోగి 1989 సంవత్సరంలో నిర్వహించిన డీఎస్సీలో 1496తో కలిగిన హాల్ టికెట్‌తో పరీక్షకు హాజరవ్వగా 49.2 మార్కులు వచ్చాయి. మౌఖిక పరీక్ష కూడా హాజరయ్యి ఉత్తీర్ణత సాధించానని తెలిపారు. అయితే ఉద్యోగం మాత్రం 1496 అయినా హాల్ టికెట్ స్థానంలో డీఎస్సీ పరీక్షకు గైరహాజరైన 1495 హాల్ టికెట్ సంఖ్య కలిగిన వ్యక్తికి ఉద్యోగ నియామక పత్రం 06.12. 1990 సంవత్సరంలో ఇచ్చారని తెలిపారు. ఈ విషయం పైన నేను అధికారులను అడిగితే హాల్ టికెట్ నెంబర్ 1496 పరీక్షకు గైరహాజరైనట్టుగా ఎర్రసిరా కలంతో హాజరు కాలేదని రాసినట్టుగా తెలిపారు. కానీ నేను డీఎస్సీ పరీక్షకు హాజరయ్యారని అధికారులకు ఎంత మొరపెట్టుకున్న నా బాధను వినేవారు లేరని బాధపడ్డారు.



## దేశ భవిష్యత్తుకై బిజెపికి

# ఓటు వేయండి

### బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

**బాలానగర్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

దేశ భవిష్యత్తు కోసం, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేందుకు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థిని డీకే అరుణ పిలుపునిచ్చారు. ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లి, బాలానగర్, సూరారం, మోతిఘనపూర్ తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డని ఆదరించి పార్లమెంటుకు పంపిస్తే మహబూబ్ నగర్‌లో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తనపై లేనిపోని అభండాలు మోపుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఓటు వేయాలని కోరారు. గ్రామాలలో చేసిన ప్రతి అభివృద్ధి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని ఆమె గుర్తు చేశారు. 6లో..

## చెట్ల నరికివేతను అరికట్టాలి

### టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

**మఖ్తల్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

చెట్లను విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని దీంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని బిజ్వార్, పులిమామిడి గ్రామాల మధ్యలో కలప వ్యాపారస్తులు చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్న అధికారులు పట్టించు ోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్టా చట్టంను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నరేంద్ర మోడీ పాలనే దేశానికి శ్రీరామరక్ష

- **నరేంద్ర మోడీ వైపు మొగ్గు చూపుతున్నమండల ప్రజలు**
- **ప్రచారాన్ని ఉధృతం చేసిన భాజాపా మండల నాయకులు**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 28 (జనం సాక్షి)**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనే దేశానికి శ్రీరామరక్ష అని బిజెపి రాష్ట్ర నేత పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం నాడు వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన తెలిపారు. దేశం సురక్షితంగా ఉండాలంటే ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ ఉండాలని ఆయన వివరించారు. ఈనాడు రైతు కిసాన్ సమ్ యోజన పథకం ద్వారా ప్రతి రైతుకు 6000 రూపాయలను చెల్లించారని గుర్తు చేశారు. అలాగే యావత్ భారతదేశం మొత్తం ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ఒక నరేంద్ర మోడీకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు పేద ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారికి అందించారని బాల బాలికల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అవినీతి రహిత పాలనను అందించిన గొప్ప ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు. దేశం బాగుండాలంటే పరిపాలించే వ్యక్తి కూడా ఎంతో ఉన్నతమైన వ్యక్తిగా ఉండాలని ఈరోజు ప్రపంచం మొత్తం భారత వైపు చూస్తుందంటే అందుకు కారణం నరేంద్ర మోడీ పాలన నిదర్శనమని ఆయన ప్రజలకు వివరించారు వనపర్తి మండల ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారని ఎక్కడికి వెళ్లినా వారి నుంచి మద్దతు లభిస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు బిజెపి నాయకులు బాలరాజు నరసింహ భూత అధ్యక్షులు ఎల్ల స్వామి రాజశేఖర్ సతీష్ రాజశేఖర్ బాలకృష్ణ తదితరులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి



**వెల్దుర్తి ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

తన వ్యవసాయ పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంతో తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మల్లు కుంట చెరువులో పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మాసాయిపేట మండలం హక్కింపేట గ్రామ సమీపంలో ఆదివారం నాడు సంఘటన చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం తన వరి ధాన్యం నూర్పిడి చేసి గ్రామ శివారులోని ఎల్లమ్మబండ వద్ద తన వరి ధాన్యం పంటను ఆరబోయడంతో శుక్రవారం నాడు సాయంత్రం తన భర్త శ్రీనివాస్( 55) ఆరబోసిన వరి ధాన్యం పంటను కుప్పగా చేర్చి తన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మల్లు కుంట చెరువులో పడి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ వెల్దుర్తి మండలం జలాల్ పూర్ గ్రామం తమ బంధువుల వద్దకు తన వ్యవసాయపనులు ముగించుకొని వెళ్తానని తమకు చెప్పారని తీరా తమ బంధువుల వద్దకు వెళ్లలేదని తెలిసి చుట్టుపక్కల బంధువుల వద్ద వెతకడం జరిగిందని ఎక్కడ ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం నాడు గ్రామ శివారులోని మల్లుకుంట చెరువులో మృతదేహం లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య లోడబోయిన లింగమ్మ ఇద్దరు కుమారులు విజయ్ వినోద్ ఉన్నారు దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ మార్చురికి తరలించినట్లు వెల్లడించారు.

**మహబూబ్ నగర్ జిల్లా బూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ పోచమ్మ, కోట మైసమ్మ ఊరేగింపు, బోడ్రాయి ప్రతిస్థాపన బంగారు మైసమ్మ పండుగ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నే శ్రీనివాస రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



## ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట

**గండీడ్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

గండీడు మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా గుడి నిర్మించి గత మూడు రోజులుగా వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట, జంట నాగుల విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాసారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రామ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మి వెంకటయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ జంగల్ల వెంకటయ్య, మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రాములు, ఏముక రాములు, వెంకటయ్య, కేశవులు, ఏం. వెంకటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

వనపర్తి మండలం రాజపేట గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి తల్లి స్వర్గస్తులయ్యారు వారి తల్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ అంతిమయాత్రలో చివరి దాకా ఉండి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కిరణ్, సార్ బాబా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లు టార్గెట్‌గా పేటలో వార్డు వార్డులో బిజెపి ప్రచారం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు కొత్త ఓటర్లే లక్ష్యంగా వార్డు వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 2వా వార్డు, 4వ వార్డు, 15వ వార్డు, 20వ వార్డుల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానంగా తొలిసారి ఓటు హక్కు పొందిన యువతి యువకులను లక్ష్యంగా చేసుకుని యువత దేశానికి వెన్నెముక అని దేశానికి వెన్ను దన్నుగా నిలిచిన ప్రధాని నరేంద్రమోడీకు యువత అండగా నిలవాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా ప్రాభారి సదానంద రెడ్డి, మహిళా మో ర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్, జి.కే.నర్సింహులు, పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, జిల్లా సోషియల్ మీడియా కన్వీనర్ కిరన్ కుమార్ ధాగే, కౌన్సిలర్ జయశ్రీ, నాయకులు శ్యామ్ సుందర్ గౌడ్, లక్ష్మి కాంత, చలపతి, విజయ్ నవలే, వెంకటప్ప, లక్ష్మణ, అరుణ్, రవి, సోడా మల్లు, శంకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ కన్సల్టేన్సీనీ ప్రారంభించిన జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెన్నార్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని,వనపర్తి జిల్లా విద్య పరంగా అన్ని సౌకర్యాలు కలిగిన ప్రాంతం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ, చీర్ల జనార్ధన్, దివాకర్ యాదవ్, రాములు యాదవ్, దిలీప్,కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## చలి వేంద్రంను ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, ఏప్రిల్ 28 (జనం సాక్షి)**



జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తా నందు నిర్వాహకులు డా యం.డి రామాపురం జహంగీర్ భాష హఫీజ్ క్లినిక్ అలంపూర్ ఎస్.రఫీక్ అహ్మద్ పుల్లూరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని ఆదివారం రిబ్బను కట్ చేసి పారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎండ దెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావాలని.. లేకుంటే ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రజలకు సూచించడం జరిగింది. ఈ ఎర్రటి ఎండలో చక్కని చల్లటి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహులను అలంపూరు నియోజకవర్గం ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, పి ఏసిఎస్ చైర్మన్ గజేంద్రర్ రెడ్డి, తనగాల విష్ణువర్ధన్ రెడ్డి, షబ్బీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



కోహెడ ఏప్రిల్ 28 (జనం సాక్షి):
మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజయ్యారు. మంత్రి సమక్షంలో కోహెడ మండలంలోని పెద్ద సముద్రాల మాజీ సర్పంచ్ పిల్లి మాధవి - రాజయ్య, మాజీ సర్పంచ్ కర్ర మనోహర్ ,శనిగరం ఎంపిటిసి కొంపల్లి స్వప్న శశిధర్, శనిగరం మాజీ సర్పంచ్ గాదె శ్రీధర్, గుండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ ముక్కెర మల్లయ్య, తెనుగుంటపల్లి మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డితో పాటు శనిగరం ,గుండారెడ్డిపల్లి, గొట్లమిట్ట, తంగళ్ళపల్లి, కోహెడ గ్రామాలకు సంబంధించిన వివిధ పార్టీలకు సంబంధించిన దాదాపు 300 మంది కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోహెడ మండలంలో పాత కాంగ్రెస్ నాయకులు తిరిగి తమ ఇంటికి రావాలనే ఆకాంక్ష మంచి శుభ పరిణామని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..దేశంలో మొదటి దశ ఎన్నికలు అయిన తరువాత ప్రధానికి భయం కనిపిస్తుంది. మొదటి దశలో మెజారిటీ సీట్లు బీజేపీ ఓడిపోతుందని తెలియగానే ప్రధాన మంత్రి పదవి స్థాయి కి దిగజారి కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంపద అంతా ముస్లింలకు పంచుతారని వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆయన మండి పడ్డారు. కోహెడ మండలంలో 2600 నుండి 5200 లకు మెజారిటీ తీసుకుపోవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, నాయకురాలు మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, నాయకులు శెట్టి సుధాకర్, బందెల బాలకిషన్, గోరిట్యాల లక్ష్మణ్, గూడ స్వామి, సుధాకర్, పాము శ్రీకాంత్, సత్యనారాయణ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓట్ల కోసం దేవుళ్లను వాడుకుంటున్న పార్టీలను ఓడించాలి

- హామీలను వాయిదాలు వేయడం సిగ్గుచేటు
- పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకు ప్రాణం పోయండి
- సిపిఎం మండల కార్యదర్శి సత్తిరెడ్డి



కొమురవెల్లి ఏప్రిల్ 28 (జనం సాక్షి)
ఓట్ల కోసం బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేవుళ్లను వాడుకుంటున్నాయని ఆ పార్టీలను ఓడించి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మర్రి ముచ్చాలలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ గుడి కట్టామని తమ పార్టీకి ఓట్లు వేయాలని బిజెపి, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ దేవుళ్ళ మీద ఒట్టేసి మరోసారి ఓట్లు వేయాలని మోసపూరిత పన్నాగాలు పన్నుతున్నా ఇరు పార్టీలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వాయిదాలు వేయడం సిగ్గుచేటని, ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకుండా వాయిదావేయాలని ఎద్దేవా చేశారు. సామాన్య పేద ప్రజల పక్షాన పోరాడే వ్యక్తులనే ఎన్నుకోవాలని సరైన నాయకుని ఎన్నికకు మీ ఓటును వినియోగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్‌ను గెలిపించి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకు ప్రాణం పోయాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పి బాలరాజు, బి రాంరెడ్డి, అబ్బోజు దుర్గయ్య, బి చంద్రారెడ్డి, ఎం ఎల్లారెడ్డి, బూరుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవం



రాయికోడు ఏప్రిల్ 28(జనం సాక్షి)
మండల కేంద్రమైన రాయికోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మే రెండు వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. ధ్వజారోహణం శిఖర పూజ, శ్రీ వీరభద్రేశ్వర అభిషేకం, భద్రకాళి కుంకుమార్చన, బసవేశ్వర అభిషేకం, 11 గంటలకు శ్రీ శివాచార్య గంగాధర స్వామి కి పాదపూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి వివిధ గ్రామాల భక్తులు భజన,కీర్తనలు నిర్వహించారు. ఆదివారం ఉదయం వీరభద్రేశ్వర స్వామి మహా రుద్రాభిషేకం 6 గంటలకు పల్లకి సేవ 11 గంటలకు గణపతి హోమం మూడు గంటలకు వీరభద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామి బిచ్కుంద గార్డచే తీర్థ ప్రసాదముల వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. రాత్రి 10 గంటలకు పెద్దరాజు పెద్దమ్మ మొదటి భాగం నాటకం ఉంటుందన్నారు. ఈనెల 29న శ్రీ వీరభద్రేశ్వర భద్రకాళి మాత మల్లికార్జున సహస్ర బిల్వార్చన మరియు వీరాంజనేయ స్వామి పూజ రాత్రి భజన కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు. 30న ఉదయం 9 గంటలకు కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని రాత్రి పెద్దరాజు పెద్దమ్మ రెండవ నాటకం నిర్వహిస్తారన్నారు. మే 1న శ్రీ వీరభద్రేశ్వర అభిషేకం, ఆకుల పూజ, దంపతుల పూజ, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం జరుప బడుతుందన్నారు. మే 2న ఉదయం 10 గంటలకు శ్రీ వీరభద్రేశ్వర భద్రకాళి మాత అభిషేకం జరుపబడును అన్నారు. సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం తిరిగి బసవేశ్వర మందిరం నుండి శ్రీ వీరభద్రేశ్వర దేవాలయం వరకు చేరుకున్నారు. రాత్రి 9 గంటలకు పెద్దరాజు పెద్దమ్మ నాటకం మూడో భాగం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వివిధ గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈవో మోహన్ రెడ్డి తెలిపారు.

## శాస్త్రవేత్తగా ఎన్నికైన శ్రీశైలంను సన్మానించిన కరస్పాండెంట్ పాండు

రాయికోడు ఏప్రిల్ 28(జనం సాక్షి)
మారుమూల గ్రామమైన ఝరాసంఘం మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన భత్తిని శ్రీశైలం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం రాయికోడు రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ కె పాండు శ్రీశైలంకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ మారుమూలమైన ప్రాంతానికి చెందిన శ్రీశైలం వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎంపిక అవ్వడం అభినంద నీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, తదితరులు ఉన్నారు.





## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో మెరిసిన క్రీడాకారుడు


మక్తల్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)
ఈనాడు లక్ష్య సాధన క్రీడాకారుడు బసంత్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొందినట్లు కోచ్ జగదీష్ తెలిపారు. ఈ నెల 28 వ తేదీన సూర్యాపేట జిల్లాలో జరిగిన 3 వ మిడిల్ లాంగ్ డిస్టెన్స్ ఛాంపియన్ షిప్ పోటీలో అండర్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ మక్తల్ క్రీడాకారుడు బసంత్ బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. పతకం సాధించిన క్రీడాకారుడుకి తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపని చేతుల మీదుగా పతకం అందించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, గావినోళ్ల గోపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, వేంకటేష్ మరియు క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.



## నాగ్వార్‌లో బిఆర్ఎస్‌కి భారీ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

రాయికోడ్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)
మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి భారీ జలక్ తగిలింది. గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు సాదక్ పాటిల్, జబ్బర్ హమీద్మియ కుటుంబాలతోపాటు వారి అనుచరులు పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పీటిసి న్యాయవాది జి అంజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏ ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, జి విట్టల్, శ్రీనివాస్, పాండు, నర్సింలు తదితరులున్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన రాష్ట్ర మంజీర రైతు సమైకఖ్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వి రాజ్

సదాశివపేట ఏప్రిల్ 28 (జనం సాక్షి):
మెదక్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థి తెలంగాణ మంజీర రైతు సమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు, మరియు వీర శైవ లింగాయత్ లింగబలిజ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదాశివపేటకు చెందిన తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఈ రోజు అన్నారం గ్రామం, దుండిగల్‌లో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మరియు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మరియు పులిమామిడి రాజు సమక్షంలో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితుడైనై పార్టీలో చేరడం జరిగిందని వారు తెలియ జేశారు. వారితో పాటు మంజీర రైతు సమైఖ్య సభ్యులు మహమ్మద్ జలీల్, పి.వెంకట్రావు పాటిల్, శెట్టి మల్లికార్జున్, పట్లోళ్ల రవీందర్ కండువా కప్పుకొని పార్టీలోకి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట నుండి షజ్జ భాయ్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.




## కాలి బూడిదైనా ఈతవనం

మక్తల్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)
మాగనూరు మండల పరిధిలోని భైరంపల్లి, నెరడగం శివారులో ఈత వనాన్ని ఉద్దేశపూర్వకంగా దగ్ధం చేసి కల్లుగొబ్బలను ధ్వంసం చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై భైరంపల్లి గీత కార్మికులు నారాయణపేట అబ్కారీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 2000లకు పైగా చెట్లు కాలి బూడిదయ్యాయన్నారు. కల్లు అమ్మకం మీద ఆధారపడి జీవిస్తున్న వారు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు చాలామంది గౌడ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని అన్నారు. కొన్ని రోజుల క్రితం ఇలాగే నిప్పుపెట్టగా అప్రమత్తమై మంటలను ఆర్పిన కొన్ని కొన్ని చెట్లను మాత్రమే కాపాడమని పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ఇలా చేశారన్నారు. బాధ్యులను శిక్షించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



## ప్రజల భద్రత కొరకే పోలీస్ కవాతు ఎస్సై

మక్తల్ ఏప్రిల్ 28 (జనం సాక్షి)
పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఉట్కూర్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పులిమామిడి, బిజ్వార్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం కేంద్ర సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
రాజాపూర్ మండలంలోని పలుగుట్ట తండా గ్రామపంచాయతీకి చెందిన హాథీరామ్ నాయక్ కూతురు నందిని వివాహానికి ఆదివారం బిఆర్ఎస్ యువ నాయకుడు, ఎంపీటీసీ చింపోదు అభిమన్యు రెడ్డి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి ఎంపీటీసీ రఘునందన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చు నాయక్, పలుగుట్ట తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కవిత రాంగోపాల్, మాజీ వార్డు మెంబర్ మోహన్ నాయక్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పరమేష్ నాయక్, తండవాసులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు కట్టిన డీడీలు తిరిగి లబ్ధిదారులకు చెల్లించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
గత ప్రభుత్వం గొల్ల కురుమల దగ్గర గొర్రెల కొరకు కట్టించుకున్న డీడీల పైసలు తిరిగి లబ్ధిదారులకు వడ్డీతో సహా చెల్లించాలని అఖిల భారత యాదవ మహాసభ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు యాదవులను ఓట్ల కోసం వాడుకుంటారే తప్ప ఆ వర్గాల పురోగతి కోసం ఎటువంటి ప్రయత్నాలు చేయరన్నారు. యాదవులు ప్రభుత్వానికి గొర్రెల కోసం డీడీలు కట్టి సంవత్సరం కావస్తున్న ,వారి ప్పులు చేసి కట్టిన సొమ్మంతా ప్రభుత్వం దగ్గర ఉంచుకున్న ఆ వర్గాలకు జరిగినటువంటి అన్యాయం కోసం ఏ రాజకీయ పార్టీ కూడా పోరాటం చేయలేదు ఆయన అన్నారు. ఎందుకంటే ఆ వర్గాలలో రాజకీయ చైతన్యం తక్కువ కాబట్టి వారికి ఏం చేయకున్నా గొర్రెల కాపరులు గొర్రెలుగా ఓట్లు వేస్తారని రాజకీయ పార్టీల నాయకులు అనుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు యాదవులంతా వడ్డీలకు తెచ్చి డీడీలు కట్టిన పైసలు ప్రభుత్వం దగ్గర ఉన్న ఆ పథకంపై అటు ప్రభుత్వం గానీ తన వైఖరిని చెప్పలేదు ఇటు ప్రతిపక్షాలు ఆ లబ్ధిదారుల తరపున ఏమాత్రం చిత్తశుద్ధితో పోరాడలేదు ఎందుకంటే ఆ లబ్ధిదారులు ఓట్లు అవసరం లేదు కాబట్టి ఇతర జిల్లాల్లో లబ్ధిదారులకు డీడీలు తిరిగి చెల్లిస్తున్నారు. ఒక నారాయణపేట జిల్లాలో మాత్రమే చెల్లించలేదు కాబట్టి రాజకీయ పార్టీలు ఓట్ల సందర్భంలో మాత్రమే కాకుండా లబ్ధిదారుల పైసలు చెల్లించడంలో కూడా చొరవ చూపిస్తే బాగుంటుందన్నారు.



## మంత్రి జూపల్లికి కృతజ్ఞతలు తెలియజేసిన పుల్గర్ చర్ల గ్రామ ప్రజలు

వీపనగండ్ల, ఏప్రిల్ 28 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో రోజురోజుకు తాగు నీటి కొరత పెరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్గర్ చర్ల గ్రామంలో రెండు బోర్లు వేయించడం జరిగింది. రెండు బోర్లు వేయడంతో రెండు బోర్లలో విజయవంతంగా నీళ్లు పడడం జరిగింది. నీళ్లు రావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉండడం వలన ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని బోర్లు వేయించి త్రాగు నీటి సమస్యను పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మాజీ ఉప సర్పంచ్ నరేష్, బార్కలి వెంకటేష్, కలమూరి తిరుమలయ్య, వెల్డింగ్ ఆంజనేయులు, సుభాన్, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌గా అవతారమెత్తిన సైబర్ నేరస్తుడు అరెస్టు

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 28 (జనం సాక్షి)
ప్రభుత్వ అధికారినంటూ హోటల్స్, రెస్టారెంట్స్, క్లినిక్స్‌కు ఫోన్ చేసి యుపిఐ ద్వారా బిల్లా నాగేశ్వరరావు డబ్బులు వెంచుకుంటున్న సైబర్ నేరస్తుడిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గద్వాల పట్టణ పోలీసులు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఆటెండర్ గా పని చేస్తున్నప్పుడు హోటల్స్, రెస్టారెంట్స్ వారు పర్మిషన్‌లు, రెన్యువల్ ఎలా చేసుకుంటారో తెలుసుకున్న అనుభవంతో తమ ఫోన్ నెంబర్ ను ప్రభుత్వ అధికారి పేరుతో ట్రూకాలర్‌గా సెట్ చేసుకొని హోటల్స్, రెస్టారెంట్స్‌కు కాల్ చేసి ట్రేడ్ లైసెన్స్, ఇతర డాక్యుమెంట్స్ చూపించాలని వాట్సాప్ చేయమని అడుగుతూ యుపిఐ ద్వారా డబ్బులు కొల్లగొట్టిన సైబర్ నేరస్థుడిని గద్వాల పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రాత్రి రిమాండ్‌కు తరలించారు. కేసులో జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు గద్వాల సీఐ భీం కుమార్ విచారణ చేపట్టారు. నేరస్థుడు కడప జిల్లా



బి.కోడూరు మండలం రామచంద్రాపురంకి చెందిన బిల్లా నాగేశ్వరరావు నిందితుడిపై గతంలో తెలంగాణ నందు ఫిబ్రవరి నెలలో మహబూబ్ నగర్, వరంగల్, రాజేంద్రనగర -హైదరాబాద్, నారాయణ గూడ-హైదరాబాద్, అత్తాపూర్- సైబరాబాద్, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ లలో మున్సిపల్ ఆఫీసర్ అని చెప్పుకుంటూ సెల్ ఫోన్ నంబర్లు ఉపయోగించి వారి నుంచి డబ్బులు వేయించుకున్నాడు. ఇవే కాకుండా ఆంధ్రప్రదేశ్ నందు ఒంగోలు లో బస్ స్టాండ్ దగ్గర గల మెడి స్కిన్ క్లినిక్ ఫోన్ నెంబర్ తీసుకొని కాల్ చేసి ట్రేడ్ లైసెన్సు రెన్యూవల్ చేసుకోమని చెప్పి మహిళ తో వివిధ అకౌంటు లకు 10,400/- రూపాయలు డబ్బులు వేయించుకున్నాడు. ఈ విషయంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. 2023 సంవత్సరంలో గుంతకల్ టౌన్ అనంతపురం జిల్లాలో తను మున్సిపల్ అధికారిని అని అంటూ తన ఫోన్ నుంచి కాల్ చేసి వారితో గవర్నమెంట్ అధికారులు లాగా మంచిగా మాట్లాడి డబ్బులు ఫోన్ పే ద్వారా తీసుకున్నాడు. అప్పుడు గుంతకల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినది. అక్కడ మున్సిపల్ ఆఫీసులో జరిగే ప్రతి విషయాన్ని రెస్టారెంట్, హోటల్స్ కు లైసెన్సు, రెన్యువల్ వాటి వివరాలు పూర్తిగా తెలుసుకొని, తను కూడా రెస్టారెంట్లకు, హోటల్స్ లకు పర్మిషన్, రెన్యువల్ లెటర్ విషయంలో మున్సిపల్ కమిషనర్ అని చెప్పుకొని డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొన్నాడు.

**మహబూబ్ నగర్ జిల్లా అడ్డకల్ మండలం రాచాల గ్రామంలో ఆదివారం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**





**మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం కొనగట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

# బిజెపికి ఓటు వేయండి:డీకే అరుణను గెలిపించండి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరుణకు మద్దతుగా పట్టణంలోని 6 వార్డు శ్రీనివాస కాలనీలో బిజెపి సీనియర్ నాయకులు ఎస్ పాండురంగారెడ్డి, బిజెపి జిల్లా కోశాధికారి గుండ సంతోష్, జిల్లా ప్రచార కార్యదర్శి కోస్గి సతీష్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పాండురంగ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న



అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరిస్తూ బిజెపికి ఓటు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ఆయన అన్నారు. ఇందుకు ప్రజలు బిజెపికి ఓటు వేయాలని ఆయన కోరారు . బిజెపి అభ్యర్థి డీకే అరుణ ను గెలిపిస్తే మహబూబ్ నగర్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంవైసి రెసిడెన్సీ ప్రారంభ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 28 (జనం సాక్షి)**
వనపర్తి పట్టణంలోని పలు శుభకార్యాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం దాచ సంతోష్ ఏర్పాటు చేసిన మారుతీ ఐరన్ హార్డ్ వేర్ షాపు, నూతన ఏషియన్ కలర్ షో రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలర్స్ కొనుగోలు చేసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సంతోష్ దంపతులు నిరంజన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. మారం సతీష్ ఎమ్‌వైసి రెసిడెన్సీ ప్రారంభ వేడుకలలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి నిర్మాణ రంగంలో సతీష్ ఉన్నత ప్రమాణాలు కలిగివున్నారని అభినందించారు. జగత్పల్లి పెంటయ్య నూతన గృహప్రవేశం పుట్టుపంచ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి. శ్రీధర్, ఉంగలం తిరుమల్, సూర్యవంశం గిరి చిట్యాల రాము తదితరులున్నారు.



## లింగయత్ ప్రత్యేక కార్పొరేషన్ కోసం సురేష్ షేట్కర్ కృషి

### సోషల్ మీడియా ఇంచార్జ్ డా.గిరిజ షెట్కార్

**నాగిల్ గిద్ద ఏప్రిల్ 28 (జనం సాక్షి)**
లింగాయత్ ప్రత్యేక కార్పొరేషన్ కోసం జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ కృషి చేశారని సోషల్ మీడియా ఇన్చార్జ్ డాక్టర్ గిరిజ శెట్కార్ అన్నారు. ఆదివారం జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగాయత్ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజ షెట్కార్, యువ నేత సాగర్ షెట్కర్ మాట్లాడుతూ లింగాయత్ లను బీసీలలో చేర్చడం కోసం సురేష్ శెట్కార్ ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు. అలాగే లింగయత్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో కృషి చేశారని గుర్తు చేశారు. లింగాయతలకు సురేష్ షెట్కర్ చేసిన సేవలు మరువలేనివి అని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో లింగాయతలు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలపించాలని విజ్ఞప్తి చేశారు.

## మోడీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్ యాదవ్



**వీపనగండ్ల ఏప్రిల్ 28 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండలం పరిధిలోని సంగినేని పల్లి మరియు సంపత్ రావు పల్లి గ్రామాలలో ఇంటికి కమలం నినాదంతో నాగర్ కర్నూల్ బిజెపి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు ఆదేశాలమేరకు వీపనగండ్ల మండలంలోని సంగినేని పల్లి, సంపత్ రావు పల్లి గ్రామాలలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మూడవసారి దేశ ప్రధానమంత్రిగా అవకాశం ఇవ్వాలని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆవుల నారాయణ, ఉపాధ్యక్షులు రాణప్రతాప్, లక్ష్మణ్ బూత్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్వామి, పరశురాం కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ భవిష్యత్తు మారాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి



### వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 28 (జనంసాక్షి)**
భారతదేశ భవిష్యత్తు మారాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని,వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా కాలనీ, గాంధీనగర్, కాలనీలో ఆదివారం మార్నింగ్ వాక్‌లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దూకుడు పెంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని మీ అమూల్యమైన ఓటును చేతు గుర్తుకు ఓటు వేసి వేయించి కాంగ్రెస్ పార్టీని గెలిపించండని, భారతదేశ భవిష్యత్తు మారాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలి ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి నాలుగు నెలలు కావొస్తున్న, ఇప్పటికే ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.

## వాహన తనిఖీల్లో 2,00000/- రూపాయలు పట్టివేత

**కృష్ణ ఏప్రిల్ 28 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంట చెక్ పోస్ట్ వద్ద ఆదివారం ఎఫ్ఎస్ టిమ్, పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు వాహనాల తనిఖీలు నిర్వహించగా కర్ణాటక నుండి కున్నికు వస్తున్న మహదేవ్ కురువ తం/తిమ్మణ ముదుమాల్ గ్రామానికి చెందిన వ్యక్తి బైక్ పైన వస్తుండగా క్షుణంగా తనిఖీ చేయగా 2,00000/- రూపాయలు పట్టుకోవడం జరిగింది. అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని కృష్ణ ఎస్సై నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను



తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలను కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుం దని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసులు, ఎఫ్ఎస్ టిమ్, వేంకటయ్య ,సతీష్ కానిస్టేబుల్, చంద్రశేఖర్ హెచ్‌సి, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, ఎక్సైజ్ పీసీ శ్రీనివాస్, (ఐటి బిపి)సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## 33 ఏళ్ల ఉద్యోగ పోరాటం ఫలించేనా ?

మొదటి పేజీ తరువాయి..

ఈ సమస్య పైన మహబూబ్నగర్ కోర్టులో నేను కేసు వేయగా అప్పటి అధికారులను కోర్టు ప్రశ్నించగా పరీక్షకు గైరహాజరు కాలేదని హాజరయ్యారని కానీ 1496 అనే హాల్ టికెట్ నెంబర్ కలిగిన వ్యక్తికి 38.2 మార్కులు వచ్చాయని అధికారులు కోర్టుకు రాతపూర్వకంగా సంజాయిషి ఇచ్చారని తెలిపారు. కానీ నాకు 49.2 మార్కులు వచ్చాయని గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేయగా పోరాట ఫలితంగా 49.2 మార్కులు వచ్చాయని అధికారులు నాకు రాతపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. నా జీవితకాలం మొత్తం ఉద్యోగ నియామక పత్రం సంపాదించుకోవడానికి సరిపోయిందని అయినా ఇప్పటికీ ఉద్యోగ పత్రం ఇవ్వడం లేదని ఇప్పటికైనా 30 సంవత్సరాల నా పోరాట ఫలితాన్ని చూసి అయినా నాకు గత 30 సంవత్సరాల నుండి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని నాకు ఉపాధ్యాయ నియామక పత్రం ఇప్పించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును మరియు అధికారులను విన్నవించుకుంటున్నట్టుగా తెలిపారు. రాష్ట్ర హైకోర్టును నా సమస్య పైన ఆశ్రయించగా న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుకు అధికారులు సరిగ్గా స్పందించక మరియు సరియైన సమాధానాలు ఇవ్వకుండా కాలక్షేపం చేస్తున్నారని దీనివలన నేను నా భార్య, నా పిల్లలు ఎంతో మానసిక క్షోభ అనుభవిస్తున్నామని నేను నా న్యాయమైన పోరాటం కోసం ఎన్నో అప్పులు చేశానని ఆర్థికంగా చాలా కృంగిపోయానని బాధపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం చుట్టూ మరియు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగడానికి నా జీవితకాలం సరిపోయిందని, నా వయసు కూడా దగ్గర పడుతుందని, అందుకే ఉద్యోగ నియామక పత్రం 1990 సంవత్సరం నుండి నాకు ఇచ్చి ఉపాధ్యాయ వృత్తి పత్రం అందించగలరని వేడుకుంటున్నట్టుగా తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు అధికారులు నా సమస్య పైన స్పందించి నాకు న్యాయం చేస్తారని నమ్మకం ఉన్నదని విశ్వాసం వ్యక్తం చేశారు.

## కనుమరుగవుతున్న బిజెపి, బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖులు 22 వ వార్డు కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్ , 32 వ వార్డు నుంచి మాజీ కౌన్సిలర్ సుస్మిత శ్రీనివాస్ లతోపాటు వారి అనుచరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలనుంచి పుట్టిన పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అన్నారు. ఏ వ్యక్తుల కోసమో, పదవుల కోసమో పుట్టిన పార్టీ కాంగ్రెస్ కాదని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి భవిష్యత్తు కు ఢోకా లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అవేజ్, ఐ ఎన్ టియుసి నాయకులు రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

మొదటి పేజీ తరువాయి..

రాబోయే 12 రోజుల పాటు ప్రతి కార్యకర్త, నాయకుడు గడప గడపకు తిరిగి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని కోరారు. ప్రజల నుండి బిఆర్ఎస్ పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేవానంద్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కాటా రాజు గౌడ్, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల ముద్దుబిడ్డ నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిద్దాం

### ఎంపీగా గెలిపిస్తే జిల్లాను మరింత అభివృద్ధి చేస్తాడు

**వెల్దుర్తి ఏప్రిల్ 28 (జనం సాక్షి)**



బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ స్వచ్ఛంద సేవకుడు మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజును అన్ని వర్గాల వారు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటుకు ఘనమైన చరిత్ర ఉన్నదని గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉండేదని ఇందిరాగాంధీ ఇక్కడినుండే గెలిచి ప్రధానమంత్రిగా జిల్లా అభివృద్ధికి జాతీయ స్థాయిలోనే పేరు ఉన్న పరిశ్రమలు నెలకొల్పి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. పటాన్చెరువు నివాసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చిందని ప్రజలు ఓటర్లు యువకులు నీలం మదుకు ఓటు వేసి గెలిపిస్తే జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు.



## వివాహ వేడుకల్లో మంత్రి దామోదర్

**రాయికోడు ఏప్రిల్ 28( జనం సాక్షి)**

మండల పరిధిలోని మహబత్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పండరి కుమారుని వివాహ వేడుకలు నాగ్వార్, జంబిగి కే చౌరస్తా లోని పట్లోళ్ల ఫంక్షన్ హాల్లో ఆదివారము అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏ ప్రభాకర్, నాయకులు సతీష్ కుమార్, లక్ష్మణ్ ,జి విట్టల్, నజీరుద్దీన్ ,హనుమ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, విలాస్ రెడ్డి, నవీన్, రఫీక్, గడ్డమీది కూడా విఠల్, ఆర్ కృష్ణ,ఒగ్గ శ్రీనివాస్, నాగయ్య పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుకై బిజెపికి ఓటు వేయండి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు వచ్చిందని, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇంతవరకు అమలు చేయలేదని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వలన ఆడవాళ్లకు ఆడవాళ్ళకి గొడవలు పెట్టారని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళలకు సీట్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు . కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచిత టీకాలు, కరోనా నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 లకు పైగా ఎంపీ స్థానాలను గెలుచుకొని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే, కేంద్రం నుంచి జిల్లా అభివృద్ధికి కావలసిన నిధుల్ని ఢిల్లీలో కొట్లాడి తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ నాయకులు బాలా త్రిపుర సుందరి, శ్రీనివాస్ రెడ్డి, పులమోని నరసింహులు, సాటి శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో 639 ర్యాంకు సాధించిన అర్పిత

**తూప్రాన్ ఏప్రిల్ 28(జనం సాక్షి):**



మారుమూల గ్రామం లంబాడి తండ కు చెందిన యువతి సివిల్స్ లో ఐఏఎస్ అర్హత సాధించడం జిల్లాకే గర్వకారణమని జిల్లా కాంగ్రెస్ నాయకులు జింక మల్లేష్ బుద్ద భాగ్యరాజ్ ఎస్సీ ఎస్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు నర్సింలు నాయక్ తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామం లింబియా తండా ఒక మారుమూల ప్రాంతంలో జన్మించిన కోలా అర్పిత సివిల్స్‌లో 639 వ ర్యాంకును విజయాన్ని సాధించింద న్నారు తల్లిదండ్రుల ప్రోత్సాహం తో అర్హత సాధించినట్లు అర్పిత తెలిపారు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా తీర్చిదిద్దితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారో అర్పిత కోలా తల్లిదండ్రుల కృషి అలాంటిదేనని ఈ సివిల్స్ ర్యాంకుకు వారి కృషియే నిదర్శనం. ఈ యువతి 3 పర్యాయాలు సివిల్స్ ఇంటర్వ్యూలో పాల్గొని ఉత్తీర్ణత సాధించక పోవడంతో నిరాశ నిస్పృహకు గురికాకుండా మరోమారు ప్రయత్నం చేసింది తల్లిదండ్రుల ఆశలను అడియాసలు చేయకుండా నాలుగవ మారు సివిల్స్ లో పాల్గొని విజయాన్ని సాధించింది. ప్రపంచంలో అన్నిటికంటే విలువైనది విద్యేనని మరోసారి నిరూపించింది. నా ద్వారా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని తపనతో నాలుగవసారి ఇండియన్ సివిల్ సర్వీసెస్‌లో 639వ. ర్యాంకును సాధించి మెదక్ జిల్లాకు వన్నెతెచ్చిన యువతిగా ఈ విజయాన్ని అందించింది. ఇందుకుగాను నర్సంపల్లి గ్రామంలోని పెద్దలు ప్రప్రథమంగా మా గ్రామంలో ఆత్మీయ అనుబంధ సన్మాన సభను ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఈ సన్మాన సభను ఏర్పాటు చేసినారు. ఈమెను ఈ సభలో పూలదండలతో శాలువాలతో గ్రామంలోని పెద్దలు ఘనంగా సత్కరించినారు. ఈ ఆత్మీయ అనుబంధ సమావేశంలో అర్పిత తండ్రి అమర్ సింగ్, ఎస్సీ ఎస్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు నర్సింలు నాయక్, విశ్వనాథ్, మహేష్ బిక్కు నాయక్, మహేష్ యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు జింక మల్లేష్, మాజీ సర్పంచ్ కత్తుల సత్యనారాయణ, ప్రధాన ఉపాధ్యాయుడు హనుమంతరావు, ఉపాధ్యాయుడు జింక అశోక్, చింతల రాజు, జింక ఏసుదాస్, జింక చంద్రం, జింక యాదగిరి, నల్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉపసర్పంచ్ బిక్కు, గోపాల్, చాప శ్రీను, విద్యార్థి సంగం నాయకులు భాస్కర్, నరసింహ, శేఖర్, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

## పార్లమెంట్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్‌గా రొండా మల్లారెడ్డి



**శివ్వంపేట ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

మెదక్ పార్లమెంట్ పరిధి నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త (కోఆర్డినేటర్)గా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ సేవకుడు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ రొండా మల్లారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపిక చేసి నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ రొండా మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గతంలో తన పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌లు తనను నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించినందునా రొండా మల్లారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌లకు ఆదివారం ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో అందరి నాయకులను కలుపుకొని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మల్లారెడ్డి తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ఆపార్టీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, భారత దేశ యువకిశోరం, రాహుల్ గాంధీ ఆదేశాలతో టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలను పెట్టి తెలంగాణ ప్రజలకు ఆ గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేశారు. గతంలో కూడా రొండా మల్లారెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పనిచేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ రొండ మల్లారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలో ఎక్కడ కూడా అంతర్గత విభేదాలకు తావు లేకుండా, ఎన్నికల్లో నాయకులకు, కేడర్‌కు సమన్వయ లోపం రాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమన్వయకర్తలను నియమించారు.

# వీరభద్రేశ్వర స్వామి జాతరలో మంత్రి దామోదర్

### దేవాలయంలో ప్రత్యేక పూజలు

**రాయికోడు ఏప్రిల్ 28 (జనం సాక్షి)**



మండల కేంద్రమైన రాయికోడ్‌లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవాలు అంగర వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతర మహోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మోహన్ రెడ్డి, ఆలయ పూజారులు పూర్ణకుంభం తో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవానికి పూజా కార్యక్రమాలు గావించారు. తమ మొక్కులు చెల్లించు కున్నారు. అంతకుముందు మంత్రి దామోదర్ ముప్పూదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి జి అంజయ్య, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, సి డి సి మాజీ చైర్మన్ శశికాంత్ పాటిల్, సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, ఉప సర్పంచ్ రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ నాగిశెట్టి, నాయకులు సతీష్ కుమార్, సుభాష్ పాటిల్, రఫీక్, హనుమాన్ గౌడ్, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, జి విట్టల్, ఎం శివకుమార్, శాంత కుమార్, హనుమన్న పాటిల్, జ్ఞానేశ్వర్, రైకోడ్ గ్రామ ప్రముఖులు సతీష్ కులకర్ణి, విఠల్‌రావు కులకర్ణి, ఎన్ మానేయ ,డాక్టర్ వెంకటేశం, డి శంకర్, పలు వురు నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

**కొమురవెల్లి ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బిజెపి మండల ఉపాధ్యక్షుడు వంగా శివారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మర్రి ముచ్చాలలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో గడ్డి నుంచి మొదలు పెడితే బొగ్గు దాకా కుంభకోణాలకు పాల్పడి లక్షల కోట్ల దేశ సంపదను కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీనీ ప్రజలే దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారికి ప్రజాక్షేత్రంలో తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లం కిష్టయ్య, పిస్సింటిముకుందరెడ్డి, వంగాబాపురెడ్డి, ఉదకంస్వామి, చింతల్‌శ్రీరామ్, తలారినాగరాజు, శ్రీనివాస చారి, వంగా నర్సిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.